అలివేలు పెళ్ళికాక పూర్వం ముద్దబంతి పూవులాగానే వుండేది. పెద్ద అందగత్తె కాకపోయినా- అలివేలు పల్లెటూళ్ళో పుట్టింది. ఆ వూళ్ళోవున్న థర్డుఫారం చదివేసి ఆపైన చేసేదేంలేక హాయిగా పొద్దుటే చల్దన్నం తినేసి, పెరట్లో పూసిన పూలన్నీ దండగుచ్చుకు తల్లో పెట్టుకుని, సావిట్లో చాపేసుకు పడుకుని యిక్కడా అక్కడా సంపాదించినవి, అన్నలు పట్నంనించి తెచ్చిన పుస్తకాలు, పత్రికలు అన్నీ క్షుణ్ణంగా చదివేసేది. ఆ విధంగా స్కూళ్లో థర్డు ఫారం చదివిన విజ్ఞానం కంటె పత్రికలు గట్రా చదివి బాగానే లోకజ్ఞానం సంపాదించింది. అన్నీ చదివి ఆ పదహారేళ్ళ కన్నె అందరి కన్నెపిల్లల లాగానే చాలా కలలు కంది. పట్నంలో ఉద్యోగం చేసే మొగుడు, చిన్న ముచ్చట యిల్లు సోఫా సెట్టు, కారు లేకపోయినా ఓ స్కూటరు, ఆ స్కూటరు మీద జంటగా షికార్లు తిరగడం వగైరా కలలు చాలానే కంది. అలివేలు తండ్రి పెద్ద వున్నవాడు కాకపోయినా ముగ్గురు మగపిల్లల తర్వాత పుట్టిన ఆడపిల్ల అలివేలు మంగతాయారని ముద్దుగానే పెంచి. వున్నంతలో చదువుకున్న ఉద్యోగస్థుడిని అల్లుడిగా తెచ్చుకోవాలనుకున్నాడు. ఆ తండ్రికి బి.ఏ. అంటే ఓ పెద్ద చదువు-గుమస్తా ఉద్యోగం అంటే అంత మంచి ఉద్యోగం అని సంబరపడి ఐదువేలు కట్నం, లాంఛనాలు యిచ్చి కాళ్ళు కడిగి అలివేలుని అతని చేతిలో పెట్టాడు.

కాపురానికి వెళ్లాకగాని అలివేలు తన కలలకి, యదార్థానికి చాలా వ్యత్యాసముందని గ్రహించలేకపోయింది.

తనంటే ఎందుకంత చిరాకో, ఎందుకలా మొహం చిటపటలాడించుకుంటాడో - తనంటే యిష్టంలేనివాడు పెళ్ళి ఎందుకు చేసుకున్నాడో ఆమెకీనాటివరకు అంతుబట్టలేదు. తన ఖర్మ అంతే అదృష్టం యింతేనని సరిపెట్టుకుంది ఆ యిల్లాలు, మొగుడు కొట్టని నాడు పొంగిపోవడం. అవసరంతో దగ్గరికి తీసుకున్నప్పుడు పొంగిపోవడం. ఏనాడో ఏ సినిమాకో తీసికెళితే పండగలా సంబరపడడం అంతే ఆమె జీవితం!


అలివేలు మెడలో పుస్తె కట్టేనాటికి వెంకట్రావు అదో రకం విరక్తిలో వుండేవాడు. అప్పటికే అతను కాలేజీలో ఒక అమ్మాయిని గాఢంగా ప్రేమించి, ఆ అమ్మాయికి ఉత్తరాలు గట్రా రాసి ఆ అమ్మాయి చేతిలో చెంపదెబ్బతిని, ప్రిన్సిపాల్ చేత వార్నింగ్ యిప్పించుకున్నాడు. గాఢ ప్రేమ భగ్న ప్రేమగా మారేసరికి తండ్రి వూరికే యింట్లో పెళ్ళో పెళ్ళో మని ప్రాణం తీస్తుంటే విరక్తిలో వెళ్ళాడిగొట్టుకోడానికి తను ఎంచుకున్న రాయికాక యింకే రాయి అయితేనేం. తను ప్రేమించిన పడతి దక్కనప్పుడు అలివేలు అయితేనేం అప్పలమ్మ అయితేనేం అన్న విరక్తిలో అలివేలు మెడలో పుస్తె కట్టేశాడు. పుస్తె కట్టాక ఆడదాని అవసరంతో పిల్లలని కన్నాడు. అలా ఏటేటా పిల్లల్ని కని ఎవరి మీదో కసి అలివేలుమీద తీర్చుకున్నట్టు సంతృప్తి పడాడు ఇన్నాళ్ళూ. ఆడది కనక వెంకట్రావు మీద కసి తీర్చుకునే

RITESET INDUSTRIES

గ్రామ్స్: "RITESET" దీపావళి శుభాకాంక్షలతో ఫోన్ : 318

గోడౌన్లకు ఎదురుగా, గుడివాడ. (కృష్ణాజిల్లా)

మేనేజింగ్ పార్టనరు: పి. వి. కుటుంబరావు, B.E (Mech)



రెండు దశాబ్దముల అనుభవముతో తయారు చేయబడుచున్న వ్యవసాయ పరికరములు మావద్ద రెడీ స్టాకులో సరసమైన ధరలకు లభించును.

ట్రైయిలర్లు, కల్టివేటర్లు, ప్లౌలు, దమ్ము చక్రములు, డిస్కుహారోలు, లెవెలుబ్లేడులువగైరాతయారుచేయుసంస్థ

